క్లుప్తంగా

ముగిసిన జగన్నాథ స్వామి బ్రహ్మోత్సవాలు



చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): చాగంటి వారిపాలెంలోని సుభద్ర బలభద్ర సహిత జగన్నాథస్వామి పుష్కర కుంభాభిషేక వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్కర కుంభాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం గరుడ ధ్వజావరోహణ, పర్యంక సేవగావించారు. గ్రామానికి చెందిన చిన్నారుల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. అన్న సంర్పణ చేశారు.

సత్తెమ్మతల్లి వెండి వస్తువుల విరాళం



అచ్చంపేట: మాదిపాడు పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలోని స్వయంభు సత్తెమ్మతల్లికి కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ మెంబరు దివ్వెల రామకృష్ణ రూ.50వేలు విలువగల 600 గ్రామల వెండి కలశ బిందె, అచ్చంపేటకు చెందిన కొత్త హరినాథబాబు రూ.30వేలు విలువ చేసే వెండి కిరీటాన్ని అమ్మ వారికి ఆదివారం సాయంత్రం విరాళంగా సమర్పించారు. దేవాస్థాన కమిటీ సభ్యులు కొరివి వెంకట నరేష్‌కు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ స్వర్ణమ్మ, రమేష్ నాయక్, వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ విభాగం కార్యదర్శి చిట్యాల దావీదు, మైనారిటీ సెల్ నాయకులు షేక్ కరిముల్లా, గుంటూరు ఉమ్మడి జిల్లాల ఆర్య వైశ్య సంఘ కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై లైన్‌మెన్ బదిలీ



అచ్చంపేట: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఎం.కమలా నాయక్ లైన్ ఇన్‌స్పెక్టరుగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. సహచర సిబ్బంది సోమవారం ఆయనను అభినందించారు. కృషి, పట్టుదలతో పనిచేసే వారికి ఉద్యోగోన్నతి సాధారణమని విద్యుత్ శాఖ ఏఈ కోటిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంలు రాంబాబు, జ్ఞానయ్య పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు పాలకవర్గ పదవీ కాలం పెంపు

క్రోసూరు: క్రోసూరు మార్కెట్‌యార్డు పాలకవర్గ పదవీకాలం మరో ఆరునెలల పాటు పెంపుపై సోమవారం యార్డు సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ధన్యవాద తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి అధ్యక్షత వహించగా.. పాలకవర్గం సమావేశంలో పాల్గొన్నారు. చైర్మన్ సాంబిరెడ్డి పదవీకాలం పెంపుపై ధన్యవాద తీర్మానం చేపట్టగా పాలకవర్గం ఆమోదించింది. గతంలో యార్డులో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు తీర్మానం చేశారు. ఇటీవల యార్డు సెక్రటరీ శంకరరెడ్డి బదిలీ కావడంతో.. నూతన సెక్రటరీ కుంభా ఈశ్వరరావు బాధ్యతలు తీసుకున్నారు. ఇద్దరూ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ గార్లపాటిదాసు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ద్రోహి నరేంద్ర మోది

సత్తెనపల్లి: కార్మిక ద్రోహి ప్రధాని నరేంద్ర మోదీని ఇంటికి సాగనంపాలని రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గద్దె చలమయ్య డిమాండ్ చేశారు. సోమవారం సత్తెనపల్లిలోని జాతీయ రహదారిపై బైక్ ప్రదర్శన, శవ యాత్ర నిర్వహించారు. ఈ ఐదు లాంతర్ల సెంటర్‌లో మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రజా సంఘాల నాయకులు మక్కపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ ద్విచక్ర వాహనం దహనం

నకరికల్లు: గుర్తుతెలియని వ్యక్తులు వలంటీర్ ద్విచక్ర వాహనాన్ని దహనం చేశారు. తురకపాలెంలో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ పి.రాంబాబు వివరాల మేరకు..వలంటీర్ చల్లా బాలకృష్ణ తన ఇంటి ముందు తన స్కూటీని ఉంచారు. సోమవారం ఉదయం చూసే సరికి స్కూటీ కనిపించలేదు. వాగులో దానిని తగలబెట్టి ఉండటాన్ని గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాపిమేస్త్రి కుటుంబానికి ఆర్థిక సాయం

సత్తెనపల్లి: పట్టణంలో తాపీ మేస్త్రిగా పనిచేస్తున్న పసుపులేటి మాణిక్యరావు(62) అనారోగ్యంతో సోమవారం చనిపోయారు. ఆయన మృతదేహాన్ని తాపీ మేస్త్రి యూనియన్ ప్రెసిడెంట్ బొల్లాపల్లి మహేష్, పాపిశెట్టి ఆదినారాయణ సందర్శించి, నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.

గ్రామ స్వరాజ్యం.. ధూళిపాళ్ల సాక్ష్యం

ఒకప్పుడు కక్షలు.. కార్పణ్యాలు.. ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమ వెలుగులు. వాటి అమలులో ఆదర్శ గ్రామంగా ధూళిపాళ్ల పరుగులు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాకతో ఆ గ్రామం దశ తిరిగింది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కృషితో.. గాంధీజి కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి సాక్ష్యంగా నిలుస్తోంది.

– సత్తెనపల్లి

- మూడు దశాబ్దాల్లో చేయలేని పనులు నాలుగున్నరేళ్లలో పూర్తి
- రూ.8.89 కోట్ల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లో మారిన గ్రామ రూపురేఖలు
- ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న పేద వర్గాల ప్రజలు



సచివాలయ భవనం



ధూళిపాళ్లలో జరిగిన అభివృద్ధి పనులు – 29
వెచ్చించిన నిధులు – రూ. 8.89 కోట్లు
ధూళ్ళిపాళ్ల సచివాలయ పరిధిలో డీబీటీ లబ్ధిదారులు–7,711
నాన్ డీబీటీ లబ్ధిదారులు–3,068
అందిన మొత్తం లబ్ధి– రూ. 34,56,64,325

ఒక పంచాయతీకి ఒక రాష్ట్ర ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో రూ.34.56 కోట్లు సంక్షేమం, అభివృద్ధి రూపంలో ఖర్చు చేసిందంటే అది ఒక చరిత్ర. ఆ చరిత్రను సృష్టించింది.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. అందుకు సాక్ష్యంగా సత్తెనపల్లి మండలంలోని ధూళిపాళ్ళ గ్రామం నిలిచింది. ఈ చరిత్రను ఎవరైన మళ్లీ పునరావృతం చేస్తారా..అంటే అది ఒక్క సీఎం వైఎస్ జగన్‌తోనే మళ్లీ సాధ్యమన్న ప్రజల మాట వినిపిస్తోంది.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్..

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధూళిపాళ్లలో రూ.40 లక్షలతో సచివాలయ భవనం, రూ. 21.50 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ. 17.50 లక్షలతో హెల్త్ వెల్ నెస్ సెంటర్ భవనం నిర్మించారు.
- నాడు-నేడు ఫేజ్–1 కింద రూ.23 లక్షలతో ఎంపీపీ పాఠశాల, ఫేజ్–2లో రూ. 1.83 కోట్లతో జెడ్పీ ఉన్నత పాఠశాల, రూ.16 లక్షలతో ఎంపీపీ పాఠశాల (బీఎంసీ కాలనీ) అభివృద్ధి పనులు చేపట్టారు.
- రూ. 3.20లక్షలతో కచ్చా కాల్వలు, రూ.13 లక్షలతో సిమెంట్ కాల్వలు, రూ. 1.50 లక్షలతో సిమెంట్ కల్వర్టు నిర్మాణం, రూ. 8 లక్షలతో ఎస్ఎస్ ట్యాంక్ మర్మతులు చేపట్టారు.
- 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.లక్షతో గ్రామ పంచాయతీ భవనానికి రంగులు, రూ.4 లక్షలతో ఆర్వో ప్లాంట్ నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.14 లక్షలతో ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద గ్రావెల్‌తో మెరువ, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 14 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేశారు.
- ఎన్ఆర్ఈజీఎస్ ని ధులు రూ. 25 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.7.50 లక్షలతో సిమెంట్ రోడ్లు, గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ. 3.50 లక్షలతో గ్రావెల్ రోడుల నిర్మించారు.
- 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4.30 లక్షలతో ఎస్ఎస్ ట్యాంక్ మర్మతులు చేపట్టి.. గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ.30 వేలతో సచివాలయ భవనం సముదాయంలో ఇనుప గేట్లు ఏర్పాటు చేశారు.
- స్థానిక భాగ్యనగర్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20లక్షలు, ముఖ్యమంత్రి అభివృద్ధి నిధి రూ.20 లక్షలు మొత్తం రూ.40లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించారు.
- రూ.1.20 కోట్లతో ఆర్ అండ్ బీ నిధులు సత్తెనపల్లి– పిడుగురాళ్ల రోడ్డు నుండి తొండపి రోడ్డు నందు గ్రామ పరిధిలో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులు చేపట్టారు.
- స్థానిక చెరువు చుట్టూ బండ్ రూ.30 లక్షలు, అంతర్గత సీసీ రోడ్లు రూ.30 లక్షలు, అంతర్గత డ్రెయిన్స్ రూ.15 లక్షలు, సచివాలయం వద్ద ప్రహరీ, సీమెంట్ రోడ్డు రూ.13 లక్షలు, డొంక రోడ్లు రూ.20 లక్షలతో పనులు చేపట్టారు.
- రూ.1.68కోట్లతో జలజీవన్ నిధులతో.. జలజీవన్ మిషన్ వర్క్ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి.

పంచాయతీ వివరాలు..	
గ్రామం పేరు–	ధూళిపాళ్ల
విస్తీర్ణం–	4,994 ఎకరాలు
జనాభా –	5,468
పురుషులు –	2,763
మహిళలు–	7,705
మొత్తం ఓటర్లు–	4,586
పురుషులు–	2,238
మహిళలు–	2,348



నిర్మాణంలో జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం



రైతు భరోసా కేంద్రం



భాగ్యనగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్



అద్దంలా మెరుస్తున్న సిమెంట్ రోడ్డు

ధూళ్ళిపాళ్లలో డీబీటీ లబ్ధి ఇలా

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.ల్లో)
అమ్మ ఒడి	649	2,96,23.131
జగనన్న విద్యా దీవెన	324	1,17,10,593
జగనన్న వసతి దీవెన	264	42,63,771
రైతు భరోసా	865	4,13,77,250
పంట బీమా	189	18,60,754
సున్నా వడ్డీ పంట రుణాలు	129	3,77,275
ఇన్‌పుట్ సబ్సిడీ	06	20,340
వైఎస్సార్ పింఛను కానుక	788	7,45,74,250
వైఎస్సార్ చేయూత	316	1,42,68,750
వైఎస్సార్ ఆసరా	860	3,93,23,960
సున్నావడ్డీ	1,091	21,70,150
కాపు నేస్తం	33	14,40,000
ఈబీసీ నేస్తం	116	10,04,175
కల్యాణ మస్తు	01	1,00,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	245	1,10,32,349
హౌసింగ్	80	90,14,803
వైఎస్సార్ బీమా	22	35,10,000
వాహన మిత్ర	23	6,90,000
చేదోడు	16	3,80,000
కోవిడ్ అసిస్ట్	1,493	14,93,000
జగనన్నతోడు(వడ్డీ)	35	16,557
మొత్తం	7,711	25,14,61,108
ధూళ్ళిపాళ్లలో నాన్ డీబీటీ లబ్ధి ఇలా		
ఇళ్ల స్థలాలు	172	4,23,12,000
విద్యాకానుక	346	24,57,292
ట్యాబ్‌లు	62	8,19,764
జగనన్న తోడు(లోన్స్)	73	13,59,187
జగనన్న గోరుముద్ద	401	75,10,730
బియ్యం కార్డులు	1,658	3,62,17,352
కంటి వెలుగు	356	35,26,892
మొత్తం	**3,068**	**9,42,03,217**
డీబీటీ+నాన్ డీబీటీ మొత్తం లబ్ధి	10,779	34,56,64,325



విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

ఇలాంటి అభివృద్ధి ఎప్పుడూ జరగలేదు



మా గ్రామంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయ్యాక జరిగిన అభివృద్ధి ఎప్పుడూ జరగలేదు. చాలా ఏళ్ల నుంచి రోడ్లకు నోచుకోని కాలనీలో సిమెంట్ రోడ్లు వేశారు. డ్రెయినేజీలు నిర్మించారు.

-కంచేటి గోపి, గ్రామస్తుడు, ధూళ్ళిపాళ్ల

సిమెంట్ రోడ్లు వేశారు



మా ఊళ్లో నడవటానికి వీలు లేకుండా ఉండే కాలనీలో సిమెంట్ రోడ్లు వేసి, డ్రెయినేజీలు నిర్మించారు. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను మార్చారు.

– రాయుడి శ్రీనివాసరావు, గ్రామస్తుడు, ధూళ్ళిపాళ్ల

గ్రామాభివృద్ధి చారిత్రాత్మకం



మా సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమం చారిత్రాత్మకం. మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నేతలు చేయలేని ఎన్నో పనులను ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేయగలిగింది. మంత్రి అంబటి రాంబాబు కృషి ఫలితం ఇదంతా.

-ఎస్.శివన్నారాయణ, ఏబీ రైతు సహకార సంఘం చైర్మన్, ధూళ్ళిపాళ్ల.

ఎనిమిది గ్రామాల రోడ్డు కష్టాలు తీరుస్తున్నాం

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- 88 త్యాళ్లూరు– పెదపాలెం రోడ్డు పనులకు శంకుస్థాపన
- నాగవరంలో రూ.6.30 కోట్లతో దొడ్లేరు – రెడ్డిగూడెం రోడ్డు



నాగవరంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

88త్యాళ్లూరు(క్రోసూరు): పెదకూరపాడు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్లు పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. 88 త్యాళ్లూరులో రూ.6.30 కోట్లు పీఎంజీఎస్‌వై నిధులతో తారు రోడ్డు పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో 88 త్యాళ్లూరు, అనంతవరం, ఉయ్యందన, మిట్టపాలెం, పెదపా లెం గ్రామాలకు రవాణా సమస్య తీరుతుందన్నా రు. తొమ్మిది కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న రోడ్డుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలకు కనీసం రోడ్లు వేయాలన్న ఆలోచన కూడా రాలేదని, కానీ తాము నియోజకవర్గంలో దాదాపు అన్ని రోడ్లు పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వంలో రోడ్ల దుస్థితికి, తమ ప్రభుత్వంలో రోడ్ల పరిస్థితికి తేడా ప్రజలు గమనించాలన్నారు. వారం రోజుల్లో నియోజకవర్గంలో రూ.16 కోట్ల విలువైన రోడ్లు పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. రెండు నెలల్లో వీటిని పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు. బెల్లంకొండ – వన్నాయపాలెం రోడ్డు పనులు జరుగుతున్నాయని, కొత్తపాలెం రోడ్డు ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. నందిరాజుపాలెం రోడ్డు కూడా పూర్తి చేసి, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఎంపీపీ పి.కోట య్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, పార్టీ మండలాధ్యక్షుడు వెలది అప్పారావు, సయ్యద్ అబ్దుల్ రహీం, వేణుగోపాలరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగవరంలో రూ.6.03 కోట్లతో..

నాగవరం గ్రామంలో రూ.6.03 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శంకుస్థాపన చేశారు. నాబార్డు నిధులతో దొడ్లేరు నుంచి హసానాబాద్, నాగవరం మీదుగా రెడ్డిగూడెం వరకు ఈ రోడ్డు నిర్మించనున్నారు. చంద్రబా బు పొరపాటున గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, మళ్లీ జన్మభూమి కమిటీల అరాచకాలు మొదలవుతాయని ఆయన హెచ్చరించారు. ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

'సిద్ధం'కండి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వచ్చే నెల 3న మేదరమెట్ల వద్ద జరిగే సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన క్రోసూరు, అచ్చంపేట మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సిద్ధం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మూడు చోట్ల నిర్వహించిన సిద్ధం సభలు విజయవంతమైనట్లు చెప్పారు. సిద్ధం సభలకు వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం నుంచి కూడా భారీగా కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మీ కోసం– మీ ఎమ్మెల్యే

మీ కోసం – మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం క్రోసూ రు బీసీ కాలనీలో పర్యటించారు. వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించారు. ఇళ్లపై నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగల సమస్యను.. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.

సమాజ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో

సమాజ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా క్రోసూరు జై భారత్ స్కూల్ లో ఉపాధ్యాయులకు కేవీఆర్ – జయ లక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా క్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాలు ప్రదా నం చేశారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆయన పాల్గొన్నారు. క్రోసూరు, అచ్చంపేట మండలాలకు చెందిన 28 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు,ఎంఈవోలు వై.ప్రసాదరావు, ఎం.గణేష్, అచ్చంపేట ఎంఈవో లు ఎం.శ్రీనివాసరావు, ఆర్ నరసింహారావు బేతంచర్ల ఏపీఎంఎస్ ప్రిన్సిపాల్ టి.మరియదాసు పాల్గొన్నారు. ఆర్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కావెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

'సిద్ధం' సభకు వేలాదిగా తరలిరావాలి

బెల్లంకొండ: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మేదరమెట్ల వద్ద నిర్వహించనున్న సిద్ధం సభకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. చంద్రాజుపాలెం గ్రామంలోని కల్యాణ మండపంలో మండల నాయకులు, కార్యకర్తలతో 'సిద్ధం' సభపై సమావేశం నిర్వహించారు. ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు మరియదాసు, అహ్మద్‌పాషా, సొసైటీ చైర్మన్ భద్రయ్య పాల్గొన్నారు.

రోడ్డు పరిశీలన

కొత్తపాలెం గ్రామస్తుల ఇరవై ఏళ్ల కలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నెరవేర్చారు. బెల్లంకొండ నుంచి గ్రామానికి తారు రోడ్డు వేయించారు. ఐదు కిలోమీటర్ల మేర రూ.1.02కోట్ల వ్యయంతో నిర్మించారు.ఈ రోడ్డును పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

లింగ నిర్ధారణ చట్టరిత్యా నేరం

బెల్లంకొండ: లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరిత్యా నేరమని 75 త్యాళ్లూరు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణకుమారి అన్నారు. సోమవారం చంద్రాజుపాలెంలోని పీహెచ్‌సీలో వివివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య వివాహాలపై అవగహణ కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి కోటేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు వనజ, పరిమళ పాల్గొన్నారు.

మాదిపాడు–పులిచింతల రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

అచ్చంపేట: మాదిపాడు నుంచి జడపల్లితండా, కంచుబోడు తండాలను కలుపుతూ పులిచింతల ఘాట్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.6 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు కాగా ఈ నెల 18న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు రోడ్డు నిర్మాణానికి భూమి పూజచేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సోమవారం పనులను ప్రారంభించారు. ముందుగా రోడ్డుకు ఇరు పక్కలా ముళ్ల కంపను తొలగించారు. రోడ్డును చదును చేశారు. గ్రామ సర్పంచ్ మాదా ఈశ్వరమ్మ, వెంకట్రావు దంపతులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సత్తెమ్మతల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ కొరివెంకట నరేష్, ఎంపీటీసీ స్వర్ణమ్మ, రమేష్ నాయక్ దంపతులు, ఆర్యవైశ్య సంఘ ఉమ్మడి జిల్లా కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ నాయకుడు షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ మురళీకృష్ణ

సత్తెనపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. మురళీకృష్ణ కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా పై అభ్యంతరాలు, సూచనలు కోరారు. నియోజకవర్గంలో 27 పోలింగ్ స్టేషన్ల ముఖపత్రాల మార్పులకు ప్రతిపాదించినట్లు చెప్పారు. నకరికల్లు మండలంలో 187, 189 పోలింగ్ కేంద్రాలకు ఒకే ముఖద్వారం ఉందని వీలైతే దాన్ని రెండుగా మార్పు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. పట్టణంలోని 40వ పోలింగ్ కేంద్రం హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి మార్కెట్ యార్డు వైపు ప్రభుత్వ భవనంలో మార్చాలని కోరారు. నకరికల్లు మండలం బాలాజీ నగర్ తండాలో కేవలం తండా వాసులకే ఓటు హక్కు కల్పించేలా చూడాలని కోరారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఏఈఆర్వోలకు ఆర్డీఓ సూచించారు. కార్యాలయ ఏఓ షేక్ మొహమ్మద్ హుస్సేన్, తహసీల్దారు ఉష, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాలు తహసీల్దార్లు పి.సింగారావు, ఎం.హరిబాబు, ఎల్.లక్ష్మీనారాయణ, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ బోస్ బాబు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో కందుల కొనుగోలు కేంద్రాలు

అమరావతి: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో కందులు కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖాధికారి అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఈ–క్రాప్' ద్వారా పంట నమోదు చేసుకున్న రైతులు కందుల విక్రయానికి ముందుగా రైతు భరోసా కేంద్రంలో సమాచారం నివ్వాలని తెలిపారు. రైతులకు ఇచ్చిన తేదీన పంటను కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కందులు క్వింటా రూ.9,740లకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించిందని తెలిపారు. కొనుగోలు చేసి వారం రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేస్తామన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నకరికల్లు: పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలన్న ప్రభుత్వ నిబంధన మేరకు ఆసక్తి గలవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాశాఖాధికారులు కె.పి.బాబురెడ్డి, ఎం.ఎల్.ఎన్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అనాథలు, విభిన్న ప్రతిభావంతులు, హెచ్ఐవీ బాధితులకు కేటాయించినట్లు చెప్పారు. మార్చి 14వ తేదీలోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థి ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సమీపంలోని సచివాలయంలో గాని, మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో గాని సంప్రదించి కేవలం ఆన్‌లైన్ పద్ధతిలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 14417ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నేడు ఆర్బీకే, సచివాలయ భవనాలు ప్రారంభం

రాజుపాలెం: ఉప్పలపాడులో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాలను మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అనిల్‌కుమార్ యాదవ్ ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

నేడు రుద్రవరంలో వైద్య శిబిరం

ముప్పాళ్ళ: రుద్రవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం మంగళవారం నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యులు పి.రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా విభాగాల నిపుణులైన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

పెదకూరపాడు: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సిద్ధం సభకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

75 త్యాళ్లూరులో 3ఫేజ్ విద్యుత్ లైన్లు

పెదకూరపాడు: మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామంలో ప్రతి వీధికి 3 ఫేజ్ విద్యుత్ లేన్‌లు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ ఏఈ రామకృష్ణ సోమవారం తెలిపారు. లో ఓల్టేజీ సమస్య అధికంగా ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదేశాల మేరకు గ్రామంలో 3 ఫేజ్ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ ఆంజనేయులు ఉన్నారు.

సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

పెదకూరపాడు: యువత సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ షేక్ కరీం అన్నారు. స్థానిక కాకతీయ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో రామాపురం గ్రామంలో సేవా కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యం కార్యక్రమం చేపట్టి, మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ అశోక్‌బాబు పాల్గొన్నారు.